విశాలాంధ్ర
విజయనగరం
గురువారం 13, జూన్ 2024

ఆదీవాసీల అభివృద్ధిపై దృష్టి సారించండి

ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు

విశాలాంధ్ర-విజయనగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు నాయుడుతో పాటు ,మంత్రివర్గానికి. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అభినందనలు తెలిపారు.ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్ర ప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, ప్రజలందరికీ సంక్షేమం, సంరక్షణ, సాధికారత కల్పించే దిశగా ముందడుగులు వేయాలని ఆకాంక్షించారు. అందులో భాగంగా సామాజికంగా, ఆర్థికంగా వెనుక వరుసలో ఉన్న ఆదివాసీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు.

జిల్లా నుంచి మంత్రిగా కొండపల్లి శ్రీనివాస్

ప్రత్యక్ష ప్రసారం చేసిన జిల్లా యంత్రాంగం

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం బుధవారం బాధ్యతలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు ప్రముఖులు, కేంద్ర మంత్రులు, కేంద్ర రాష్ట్ర ఉన్నతాధికారుల సమక్షంలో, నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రివర్గ సహచరులచేత, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేయించారు. గన్నవరం సమీపంలోని కేసరిపల్లిలో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని, జిల్లా అంతటా మున్సిపల్, మండల కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. విజయనగరం జిల్లా నుంచి కొండపల్లి శ్రీనివాసరావు, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి గుమ్మడి సంధ్యారాణి మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయడంతోపాటు, రహస్య పరిరక్షణ ప్రమాణ స్వీకారాలు కూడా పూర్తి చేశారు. రాష్ట్ర మంత్రి వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఎస్.డి.సి సుమబాల, జెడ్పీ సీఈవో శ్రీధర్ రాజా, డీఈవో ప్రేమ్ కుమార్, సీపీఓ పీ.బాలాజీ, జెడిఏ వి.టీ.రామారావు, జేడి ఏహెచ్ డాక్టర్ విశ్వేశ్వర రావు, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ స్పెషల్ ఆఫీసర్ నిర్మాలాదేవి, అధికారులు, ఏపిఎంఐపి పిడి లక్ష్మి నారాయణ, ట్రాన్స్ కో ఎస్.ఈ. లక్ష్మణరావు, సివిల్ సప్లైస్ డిఎం మీనా కుమారి, మైన్స్ ఏడి పూర్ణ చంద్రరావు, ఐ.అండ్.పీ.ఆర్ ఏడి డి.రమేష్ తదితర అధికారులు, ఉద్యోగులు, డ్వాక్రా మహిళలు తిలకించారు. ఆనందగజపతి ఆడిటోరియంలో కూడా ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, ఎంపిడిఓ గంటా వెంకటరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా, మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సామాన్యుడిపై ధరల మోత

► భారీగా పెరిగిన కూరగాయలు, పప్పుదినుసుల ధరలు

- ఘాటెక్కిన అల్లం, పచ్చిమిర్చి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కూరగాయలు, ఇతర వంట సరుకుల ధరలు సామాన్యుని వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. 'ఏం కొనేటట్టు లేదు... ఏం తినేటట్టు లేదు' అన్నట్లుగా ప్రస్తుతం పరిస్థితి ఉంది. హోల్ సేల్, రిటైల్ మార్కెట్లో వారం రోజుల్లో కూరగాయల ధరలు భారీగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు బెంబే లెత్తుతున్నారు. పెళ్లిళ్ల సీజన్ కానప్పటికీ ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు ఏం జరిగిందన్న ఆలోచనలో పడ్డారు. కొన్ని ధరలు రెండు, మూడు రెట్లు కూడా పెరిగాయి. ఆకుకూరల ధరలు కూడా కొండెక్కి కూర్చున్నాయి. కూరగాయలు కొనే బదులు చికెన్ కొందామనుకుంటే ఆ అవకాశమూ కనిపించడం లేదు. కిలో చికెన్ రూ.250, మటన్ 1,000, చేప 180 నుండి 200 గుడ్లు ఒకటి ఏడు రూపాయలు పలుకుతుండడంతో జనం ఎటూ పాలుపోలేని స్థితిలో ఉన్నారు.వారం క్రితం వరకూ టమాట కిలో రూ.20 ఉండగా, ప్రస్తుతం రూ. 80లకు చేరింది పచ్చిమిర్చిని ముట్టుకుంటే రేటు ఘాటు పుట్టిస్తోంది. వారం రోజుల క్రితం కిలో రూ.60 ఉండగా, ప్రస్తుతం రూ.100కు చేరింది. కేజీ ఉల్లి ధర గత వారం రూ.25 ఉండగా, ప్రస్తుతం రూ.50కు చేరుకుంది. కేజీ చిక్కుళ్ల ధర గత వారంలో రూ.40 ఉండగా, ప్రస్తుతం రూ.120కు చేరింది. క్యాప్సికమ్ కేజీ రూ.60 నుంచి రూ.100కు పెరిగింది. బీరకాయ ధర గత వారం రూ.60 ఉండగా, ప్రస్తుతం రూ.80కు చేరింది. అన్ని రకాల ఆకుకూరలు రూ.10కు మూడు కట్టలు ఇచ్చేవారు. ప్రస్తుతం రెండు కట్టలు మాత్రమే ఇస్తున్నారు. రూ.10కు దొరికే కొత్తిమీర కట్ట ఇప్పుడు రూ.40కు చేరింది. అల్లం ధర సామాన్యునికి అందనంత ఎత్తుకు చేరింది. పది రోజుల క్రితం కేజీ అల్లం రూ.80కు దొరికేది. ప్రస్తుతం రూ.280కి చేరింది. దీంతో, అల్లం కొనుగోలును సామాన్యులు ఆపేశారు. కిరాణా సరుకుల ధరలూ రెండింతలు పెంపు పలు కిరాణా సరుకుల ధరలు సైతం సామాన్యుడికి ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. నిత్యం వంటగదిలో ఉండాల్సిన వస్తువుల ధరలు అందనంత దూరం ఉన్నాయి. నెల రోజుల క్రితం వంద గ్రాముల జీలకర్ర ధర రూ.40 ఉండగా, ఇప్పుడు రూ.68కు చేరింది. వెల్లుల్లి కేజీ రూ.90 ఉండగా, ప్రస్తుతం రూ.150 ఉంది. పప్పు దినుసుల ధరలు కూడా కేజీకి రూ.20 నుంచి రూ.40 వరకూ పెరిగాయి. ఇక వంట నూనె విషయానికి వస్తే ప్యాకెట్ కు 15 రూపాయల నుండి 20 రూపాయల వరకు పెరిగింది వీటితోపాటు పళ్ళు, పూలు , కొబ్బరికాయలు రేట్లు కూడా విపరీతంగా పెరిగాయి . అసలే జూన్ నెలలో విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు ఫీజులు లతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న సామాన్య మానవులకు ధరలు పెరిగి మరింత భారం అవుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న కాలంలో అప్పులు చేసి మరీ తినాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పలువురు భావిస్తున్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బొబ్బిలి : పేరు, ఊరు లాంటి వివరాలు తెలియని సుమారు 35 సంవత్సరాల వయసు కలిగిన ఓ వ్యక్తి బొబ్బిలి డొంకినవలస రైల్వేస్టేషన్ల మధ్య అప్ లైన్ వద్ద పడివున్నాడు. బొబ్బిలి కి సమీపంలో గుర్తు తెలియని రైలు నుండి జారిపడటమో లేక పట్టాలు దాటేక్రమంలో రైలు ఢీకొనడమో జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన అతడు అక్కడికక్కడే మృతి చెందిఉంటాడని రైల్వే పోలీసులు తెలిపారు. ప్రమాద ఘటన పైన ప్రభుత్వ రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి సంబంధించిన ఎటువంటి ఆధారాలు లభించలేదు. కేసు దర్యాప్తు నిమిత్తం మృతదేహాన్ని విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు రైల్వేపోలీసులు తెలిపారు. మృతుడువేసికున్న దుస్తులు (నలుపు రంగు ప్యాంట్ కలదు) మృతుడికి సంబంధించిన ఆచూకీ తెలిసిన యెడల, విజయనగరం రైల్వే ఎస్సై పి రవివర్మ ఫోన్ నెంబరు కు 94906 17089 కి గాని, లేదా బొబ్బిలి రైల్వే ఔట్ పోస్టు ఇంచార్జ్ బి.ఈశ్వరరావు 9491813163 ఫోన్ నెంబరుకు మృతుడు ఆచూకీ సమాచారం అందించాలని కోరారు.

రాష్ట్ర మంత్రి కొండపల్లి కి జనసేన నేత వబ్బిన అభినందనలు

విశాలాంధ్ర -శృంగవరపుకోట: గజపతినగరం ఎమ్మెల్యే, విజయనగరం జిల్లా తరపున మంత్రి పదవి వరించిన కొండపల్లి శ్రీనివాస్‌ని ఎస్.కోట నియోజకవర్గ జనసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు ఆధ్వర్యములో 5మండలాల పార్టీ అధ్యక్షులు సుంకర అప్పారావు,గొరపల్లి రవి సేక్ ఫిరోజ్, వర్మ రాజు, మంచిన జానీ రామెల్ల శివాజీ ,జొన్నపల్లి సత్తిబాబు, మల్లువలస నాని, జనపరెడ్డి వెంకటరమణ, పట్రాన రవి, దాసరి శివ తదితర ముఖ్య నాయకులు మంత్రి శ్రీనివాసుని బుధవారం కలిసి అబినందనలు తెలిపారు.

శ్రీనివాస్‌కు మంత్రి పదవి పట్ల మండల నేతల హర్షం

విశాలాంధ్ర-జామి: స్థానిక గజపతి నగరం ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్‌కు నూతన మంత్రివర్గంలో చోటు దక్కడం పట్ల మండల టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేసారు. బుధవారం జరిగిన ముఖ్యమంత్రితోపాటు, మంత్రుల ప్రమాణ స్వీకారానికి మండలంలోని గజపతినగరం నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, ప్రధాన కార్యదర్శి దనియాల పైడిరాజులు తమ క్యాడర్‌తో కలిసి వెళ్ళారు. అలాగే ఎస్‌కోట నియోజకవర్గంకు చెందిన మండల పార్టీనుంచి ప్రధానకార్యదర్శి వర్రిరమణ, మాజీ జెడ్‌పిటిసి బండారు పెదబాబులు తమ అనుచరులుతో తరలివెళ్ళారు. తమ నియోజకవర్గ ఎమ్మెల్యేకు మొదటి సారి గెలిచిన వెంటనే మంత్రి రావడం తమకు చాలా ఆనందంగా ఉందని నియోజకవర్గ నేతలు సంతోషం వ్యక్తం చేసారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా నియోజక వర్గానికి వచ్చినప్పుడు ఘనస్వాగతం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మరోవైపు మండలంలోని భీమసింగి, అన్నంరాజుపేట గ్రామాలలో దుర్గాదేవి అమ్మవారికి పార్టీ నేతలు, కార్యకర్తలు మొక్కులు చెల్లించుకున్నారు.

చేతి పంపులకు మరమ్మతులు

విశాలాంధ్ర వార్త కు స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం ఇందిరమ్మ కాలనిలో నాలుగు చేతి పంపులు మరమ్మతులు చేపట్టాలని మంగళవారం విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో వార్త ప్రచురించిన సంఘటన పాఠకులకు విధితమే. బుధవారం మున్సిపల్ కమిషనర్ లాలం రామ లక్ష్మి సిబ్బందితో ఇందిరమ్మ కాలనీలో మరమ్మతులు అయిన చేతిపంపులకు మరమ్మతులు చేపట్టారు. దీంతో ఇందిరమ్మ కాలనీ ప్రజలు మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి కి కృతజ్ఞతలు తెలిపారు.

బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం: చిట్టిబాబు పిలుపు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ /విజయనగరం రూరల్: డిస్ట్రిక్ట్ ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్, ప్రజ్వల సంఘం డి.బి.ఎస్.యు, ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం దళిత బహుజన శ్రామిక యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా "బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం!" బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే నేరం అనే గోడపత్రికను డిస్ట్రిక్ట్ చైల్డ్ రైట్స్ చైర్మన్ పి.చిట్టిబాబు,జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సూరగాల చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయులు రాయిపల్లి శంకర్రావు చేతుల మీదుగా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాపి.చిట్టిబాబు మాట్లాడుతూ బాల కార్మికుల నిర్మూలన సామాజిక బాధ్యత అని అన్నారు.2030 నాటికి సుస్థిర అభివృద్ధిలక్ష్యాలలో భాగంగా ప్రపంచంలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిస్తా మని ప్రపంచ దేశాలు అంగీకరించాయని, అందులో భాగంగానే 2030 నాటికి బాల కార్మికులు లేని దేశంగా, బాల కార్మికులు లేని రాష్ట్రంగా, బాల కార్మికులు లేని జిల్లాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం మీద వుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా బాల కార్మిక వ్యవస్థ పెద్ద సవాల్ గా మారిందని, అత్యధిక జనాభా గలిగిన బాలలు, వారి భద్రత ముప్పుకు గురవుతుందని ఐక్యరాజ్య సమితి ఆందోళన వ్యక్తంచేసిందన్నారు. బాలలకు ఇవ్వబడిన జీవించే హక్కు కాపాడాలని, బాలలను పనిలో పెట్టుకుంటే నేలమని వారికి జైలు శిక్ష జరిమానా విధించబడు తుందని తెలియజేశారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం జూన్ 30వ తారీఖు వరకు అవగాహన సదస్సులు చైతన్య కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. బాలల సంక్షేమ సమితి సభ్యులు సురగాల చిట్టిబాబు మాట్లాడుతూ బాల కార్మికులను గుర్తిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ కు లేదా 1800102722 కు ఫోన్ చేసి చెప్పాల్సిన బాధ్యత పౌరుల మీద ఉందని అన్నారు. కస్పా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాయిపల్లి శంకర్రావు మాట్లాడుతూ పిల్లలు బడిలో ఉండాలి పెద్దలు పనిలో ఉండాలి. 18 ఏళ్లలోపు పిల్లలు నాణ్యమైన విద్యను పొందు కొంటూ తమ జీవితాలను తీర్చిదిద్దుకు నేటట్లు తల్లిదండ్రులు సమా జం సహకరించాలని హితవు పలికారు. కార్యక్రమంలో డిబిఎస్‌యు జిల్లా కార్యదర్శి రాయి ఈశ్వరరావు, చైల్డ్ రైట్స్ రెస్పాన్స్ సొసైటీ అధ్యక్షులు పీ.సత్యవతి,డొమెస్టిక్ ఫోరమ్ కోఆర్డినేటర్ కె.వరలక్ష్మి మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల, ప్రజాసంఘాల ప్రతినిధులు యందవ పోలయ్య, యు.రాము, ఎమ్.పి.రాజు బాలలు పాల్గొన్నారు.

పూడికతీత పనులను పరిశీలించిన నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో వివిధ ప్రాంతాలలో చేపట్టిన పూడికతీత పనులను నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు బుధవారం పరిశీలించారు. సర్కిళ్ల వారీగా నిర్దేశించిన పూడికతీత కార్యక్రమాలను జరుగుతున్న తీరును గమనించి అవసరమైన సూచనలు సలహాలను ఇచ్చారు. కేఎల్ పురం, కంటోన్మెంట్, కణపాక తదితర ప్రాంతాలలో పర్యటించారు.ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలను జెసిబిల సహాయంతో తొలగించి వేస్తున్నారు. చిన్నచిన్న కాలువల్లో ఉన్న పూడికలను బాబ్ కార్ట్ ల సహాయంతో తొలగించి వేస్తున్నారు. యంత్రాలు వెళ్లలేని చిన్నచిన్న సందులలో ప్రత్యేక పారిశుధ్య పనివారలతో కాలువల్లో పూడికితీత లను తీయిస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎంఎం నాయుడు మాట్లాడుతూ వర్షాలు కురిసే సమయంలో ప్రధాన కాలువల్లో వర్షపునీరు సజావుగా ప్రవహించే విధంగా ఉండాలన్నారు. అందుకు తగ్గ ఏర్పాట్లను ఇప్పటి నుంచే పూర్తి చేయాలని చెప్పారు. ప్రధాన కాలువల్లో పూడికితీత పనులను ముమ్మరం చేస్తున్నామన్నారు. అవసరమైతే మరింత మంది సిబ్బందిని ఏర్పాటు చేసి చెత్తాచెద్దారాలను తొలగించే కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నగరంలో ఎక్కడ వర్షపు నీరు నిలవ లేకుండా నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. అయితే ప్రజలు కూడా సహకరించి కాలువల్లో చెత్తాచెదారాలు వేయకుండా నిర్దేశిత డస్ట్ బిన్ లో మాత్రమే చెత్తలను వేయాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు, దుకాణాలలో వ్యర్థాలను కాలువల్లో వేస్తున్నట్లు తాము గమనించామని చెప్పారు. అటువంటి చర్యలను మానుకోవాలని లేకుంటే జరిమానాలు తప్పవని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే లలితకుమారికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ, వైస్ ఎంపీపీలు

విశాలాంధ్ర-శృంగవరపు కోట: ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎస్.కోట వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు, ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎంపీటీసీలు, టీడీపీ నేతలు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని విజయవాడలో బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేశారు. తనను కలిసిన పార్టీ నేతలను ఎమ్మెల్యే లలితకుమారి అభినందించారు.

బాణాసంచా కాల్చి ఎస్.కోటలో నేతలు సంబరాలు

సీఎంగా చంద్రబాబు నాయుడు, మంత్రులుగా జనసేన అధినేత పవన్ కల్యాణ్, నారా లోకేష్ తదితరులు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఇక రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతుందని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు.

జామి వైద్యాధికారికి రోటరీ పురస్కారం

విశాలాంధ్ర-జామి : ఉత్తమ వైద్యాధికారిగా జామి పిహెచ్ సి వైద్యాధికారిణి డా.ఆర్. సామ్రాజ్య లక్ష్మికి ఉత్తమ వైద్య సేవలకు గాను ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు పురస్కారం ను రోటరీ క్లబ్ విజయనగరం వారు పురస్కారం ప్రదానం చేసారు. మంగళవారం సాయంత్రం రోటరీ చైర్మన్ జగదీష్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైద్యరంగంలో అందించిన సేవలకు గాను విశిష్ట పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా, వైద్యాధికారి మాట్లాడుతూ అవార్డు రావడానికి సహకరించిన ఆరోగ్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. డా.ఆర్. సామ్రాజ్యలక్ష్మి కి ఉత్తమ వైద్యాధికారి అవార్డు రావడంపై జామి ఆరోగ్య కేంద్ర సిబ్బంది డా.ఎస్.నాగ శ్వేత, హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్.అనిల్ ప్రేమ కుమార్, సి.హెచ్.ఓ. ఫ్లొరెన్స్, ఎ.ఎన్.ఎమ్.లు, ఆరోగ్య సహాయకులు, ఎమ్.ఎల్. హెచ్.పి.లు తదితరులు హర్షం తెలియచేసారు.

జిల్లాలో 1,28,198 మందికి స్టూడెంట్ కిట్స్

పాఠశాల ప్రారంభం నుండే పంపిణీ

జిల్లా విద్యా శాఖాధికారి ప్రేమ్‌కుమార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఈ నెల 13 నుండి పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రారంభించిన రోజు నుండే విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేయడానికి సిద్ధం చేసినట్లు జిల్లా విద్యా శాఖాధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. మంగళవారం నాటికీ 20 శాతం వరకు నోట్ పుస్తకాలు, టెక్స్ట్ పుస్తకాలు, బెల్ట్, షూస్‌తదితర సామాగ్రి పాఠశాలలకు చేరవేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1,28,198 మంది విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ రూపంలో యూనిఫారాలు, షూస్, సాక్స్, బెల్ట్. స్కూల్ బాగ్, నోట్ పుస్తకాలు, టెక్స్ట్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 1వ తరగతి విద్యార్థు లకు పిక్టోరియల్ డిక్షనరీ, 6 వ తరగతి విద్యార్థులకు ఆక్స్ఫర్డ్ డిక్షనరీ లను కూడా అందించనున్నట్లు తెలిపారు. మొత్తం కిట్లు రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో జిల్లాకు చేరనున్నాయని, ఎప్పుడు వచ్చినవి అప్పుడు వెంట వెంటనే పాఠశాలలకు తద్వారా విద్యార్థులకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-భోగాపురం: అంతర్జాతీయ విమానాశ్రయం కోసం 11 కె వి ఏర్పాటు పనులు చేయవలసిన కారణంగా విద్యుత్ అంతరాయం కలగనుందని ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు తెలిపారు. దీని వలన 13 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటలు వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగనుంది. ఎ రావివలస,సన్ రే విలేజ్, గూడెపువలస, దల్లిపేట, బైరెడ్డి పాలెం, రెడ్డి కంచేరు, ముగడపేట, విమానాశ్రయ నిర్వాసిత కాలనీ, చాకివలస గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని జి.సురేష్ బాబు తెలిపారు.

15న జాబ్‌మేళా

విశాలాంధ్ర-విజయనగరం: జాబ్ డీలర్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఉద్యోగాల భర్తీ కోసం ఈనెల 15న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు బిసికాలనీ ప్రభుత్వ ఐటిఐలో ఈ జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. జాబ్ డీలర్స్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలో ఫ్రంట్ ఆఫీసు, టెలి కాలింగ్, హెల్పర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్స్, డ్రైవర్స్ మొదలగు 150 ఉద్యోగాలు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో అసిస్టెంట్ మేనేజర్, అడ్వైజర్స్, పార్టనర్స్ తదితర 50 ఉద్యోగాలభర్తీ జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పేర్లను ముందుగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్‌సిఎస్.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లోని జాబ్ సీకర్స్ లాగిన్‌లో నమోదు చేసుకొని, ఈనెల 15 ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఐటిఐలో జరిగే ఇంటర్వ్యూకి, సంబంధిత సర్టిఫికేట్ కాపీలు, రెండు పాస్ ఫోటోలతో హాజరుకావాలని కోరారు. ఇతర వివరాలకు 8919179415 నంబరుకు సంప్రదించాలని ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ అరుణ సూచించారు.

ఉద్యోగ, వ్యాపార రంగాలలో ప్రావీణ్యతను కనబరచిన వారికి రోటరీ పురస్కార్ లో అవార్డులు

విశాలాంధ్ర -విజయనగరం రూరల్ : ఉద్యోగ, వ్యాపార రంగాలలో ప్రావీణ్యతను కనబరచిన వారికి రోటరీ పురస్కార్ కార్యక్రమంలో భాగంగా అవార్డుల ప్రధానోత్సవం బుధవారం జరిగింది. రోటరీ సెంట్రల్ క్లబ్బు ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్.వి.ఎన్.లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు, వ్యాపార రంగంలో రాణించిన వారికి అవార్డు లు అందజేశారు. సెంట్రల్ క్లబ్బు అధ్యక్షుడు వి.వి.రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కన్స్యూమర్ కమీషన్ అధ్యక్షులు నాగ సుందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉద్యోగ వ్యాపార రంగాలలో విజయవంతంగా సేవలు అందిస్తున్న వారిని ప్రశంసించారు. సామాజిక అభివృద్ధిలో ఉద్యోగ, వ్యాపార వర్గాల పాత్ర క్రియాశీలకమైనదని పేర్కొన్నారు. మహేశ్వరి ఫ్లోర్ మిల్స్ యజమాని, హార్మోని కంపెనీ వ్యవస్థాపకుడు దిలీప్, ప్రొఫెసర్ డాక్టర్ కె.పుష్పనాథం లను సత్కరించారు. పలువురు ప్రభుత్వ ఉద్యోగులను సత్కరించి, రోటరీ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వి.వి.రాజేష్, సెక్రటరీ అరుణ్ కుమార్ సొధాని, వొకేషనల్ సర్వీస్ డైరెక్టర్ వి.ఎస్.కిరణ్ కుమార్, చైర్మన్ జి.జగదీష్, జయకృష్ణ, కాపుగంటి ప్రకాష్ లతోపాటు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాలకార్మిక రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుదాం

కేసలి అప్పారావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అంతర్జాతీయ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలో కోట జంక్షన్ నుండి మూడు లాంతర్లు వరకు బాలలతో ,బాలలు కోసం పనిచేస్తున్న జిల్లా స్థాయి విభాగాల అధికారులు ,సిబ్బందితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు జెండా ఊపి భారీ స్థాయిలో ర్యాలీ నీ ప్రారంభించారు.ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ బాలలు తప్పకుండా బడిలో ఉండాలి తప్ప ,పనిలో ఉండకూడదని అలగే పనిలో ఎవ్వరైనా చట్ట వ్యతిరేకంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా బాలలను పనిలో పెట్టుకుంటే వారిపై. భారీగా జరిమానాలు విధించి, శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు. డిసెంబర్-25 నాటికి పూర్తిస్థాయిలో బాల కార్మికులు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి అందరి భాగస్వామ్యంతో ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటామని,గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయివరకు అవగాహన కార్యక్ర మాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో గల 26 జిల్లాల జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీలు ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేసి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలన చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రములోని అందరి సహకారం, సమన్వయంతో బాలల భద్రతకు, రక్షణకు, సంరక్షణకు శక్తివంచన లేకుండా కృషిచేసి వారి బంగారు భవిష్యత్తుకి పునాదులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్ పర్సన్ జీ హిమబిందు, పోలీసు శాఖ నుండి ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బెందు వెంకటరావు, దిశా పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ నరిసింగ రావు మాట్లాడుతూ అంతర్జాతీయంగా కార్మిక సంస్థ (ఐఎల్ఓ) 2002లో బాల కార్మికులకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవాన్ని ప్రారంభించింది, ప్రతి సంవత్సరం జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా బాల కార్మికుల నిర్మూలన కోసం దృష్టి సారించింది దీనిని తొలగించడానికి అవసరమైన చర్యలు ప్రయత్నాలు చేస్తోంది. ఈ రోజు ప్రభుత్వాలు, యజమానులు మరియు కార్మికుల సంస్థలు, పౌర సమాజం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక మంది పిల్లలను బాలకార్మికుల దుస్థితిని గుర్తించడానికి వారికి సహాయపడటానికి పునరావాసం కల్పించడానికి తరచుగా పోరాడుతోందనీ తెలిపారు జిల్లా కార్మిక శాఖ అధికారులు ఎన్.సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, చంద్ర శేఖర్, శ్రీనివాసరావు, కిరణ్, మహిళా శిశు సంక్షేమ శాఖ పట్టణ ప్రాజెక్టు అధికారి జీ.ప్రసన్న, మిషన్ వాత్సల్య సిబ్బంది యాళ్ల నాగరాజు, రామకోటి, వెంకటరావు, అప్పారావు, చైల్డ్‌లైన్ సిబ్బంది అరుణ్ కుమార్,మీనా, గౌరీ, వైసిబి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఝాన్సి రాణి, ఫాల్గుణ, అడ్వకేట్ బ్యోల రాణి అంగన్వాడీ పర్యవేక్షకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామజిక సేవలో అవంతి

విశాలాంధ్ర-భోగాపురం: తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాల అధిపతి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా బుధవారం సద్గురు సాయి సేవాశ్రమంలో అన్నదానం చేసారు. ఈ సందర్భంగా పేదవారికి పళ్ళు, మిఠాయిలు, దుప్పట్లు పంపిణి చేసారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ, డైరెక్టర్ డా. ఏ. చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షరీఫ్, బేసిక్ సైన్స్ విభాగాధిపతి జె.ఆర్. జి పట్నాయక్, అధ్యాపకులు వి. ప్రదీప్ కుమార్, చిన్నయ్య, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్జేడీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో విద్యార్థులకు పంపిణీ చేయనున్నటెక్స్ట్ పుస్త కాలు, బేగ్ లు, నోట్ పుస్తకాలు భద్రపరచిన భోగాపురం ఆదర్శ పాఠశాలలో స్టాక్ పాయింట్ ను ఆర్జేడీ బి.విజయ భాస్కర్, డిఇఒ ఎం. ప్రేమ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేసారు. స్టాక్ పాయింట్ లో ఉన్న కిట్లను మండలంలో ఉన్న అన్ని పాఠశాలలకు పంపించాలని ఆదేశించారు. అలాగే స్టాక్ పాయింట్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భనలో ఎంఇఓ లు రమణమూర్తి, చంద్రమౌళి, ఎం.ఆర్.సి సిబ్బంది పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత

రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు

విశాలాంధ్ర-బొబ్బిలి : బాలకార్మిక వ్యవస్థ సామాజికనేరమని దాని నిర్మూలన మనందరి బాధ్యతని రోటరీ క్లబ్ అధ్యక్షులు, కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు పిలుపు నిచ్చారు. ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణాసంస్థ లో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీరోటరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జె సి రాజు మాట్లాడుతూ బాల్యం చాలా విలువైనది దాన్ని బ్రతికించుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉన్నదన్నారు.బాలల చేత పనిచేయించటం, పనికి పెట్టుకోవటం చట్టరీత్యా నేరమన్నారు. ఇటుక బట్టీలల్లో, బైక్ ,సైకిల్ రిపేరు షాపుల్లో, స్వీట్ దుకాణాల్లో, షాపుల్లో, ఇంటిలో పని మనుషులుగా పిల్లలు పనిచేస్తున్నారని వారు వుండవలసింది బడిలో , పనిలో కాదని అన్నారు. ప్రతిబాలిక, బాలుడు తప్పనిసరిగా పాఠ శాలకు వెళ్లి నాణ్యమైన విద్యను పొందేలా చేయాలన్నారు. రోటరీ ప్రెసిడెంట్ ఎలెక్ట్ ఎస్. శ్రీనివాసన్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా తల్లితండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. బాల కార్మికుల విద్యకోసం అన్ని వసతులతో కూడిన పాఠశాలలను ప్రభుత్వం నెలకొల్పి నిర్వహించాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ రోటరీ సంస్థ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనం కోసం కృషి చేస్తున్నాదని అన్నారు కార్యక్రమంలో ఐ టి ఐ సిబ్బంది సి హెచ్ ప్రసాద్, ఏ ప్రసాద్,హరి కృష్ణ,రామ కృష్ణ,శివ కాంత్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

రాజా ప్యాలెస్ లో ఘనంగా కూటమి ఎమ్మెల్యే ఆర్విఎస్ కేకే రంగారావు

ప్రమాణ స్వీకారం మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-బొబ్బిలి: బిజెపి టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం మహోత్సవం, మొదటిసారిగా కూటమి ఎమ్మెల్యే గా విజయం సాధించిన ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) లు సందర్భంగా బుధవారం స్థానిక రాజా ప్యాలెస్ లో కూటమి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు బేబినాయన, అభిమానులు టిడిపి, జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు, ప్రజలు మిఠాయిలు పంచుకున్నారు. మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం మహోత్సవం ను టీవిలో తిలకించేందుకు పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు గెంబలి శ్రీనివాసరావు, వెలగాడ హైమావతి, మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు బీసవు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం సడన్ స్టార్

మినిస్టర్ శ్రీనివాస్

అభిమానుల్లో అంబరాన్నంటిన సంబరాలు

విశాలాంధ్ర-విజయనగరం: రాజకీయాల్లో ఆయన ప్రవేశం నియోజక వర్గంలో అనూహ్య పరిణామం. శాసనసభ అభ్యర్థి పేరు ఖరారైనప్పటి నుంచి ఆయన ఎన్నికల ప్రచార తీరు అత్యంత వ్యూహాత్మకం.అదే ఆయన విజయానికి సోపానం. ఎమ్మెల్యేగా విజయం సాధించిన తరువాత ఆయనకు మంత్రి పదవి కూడా దక్కడంతో అభిమానుల్లో అంబరాన్నంటిన సంబరం. ఆ సడన్ స్టార్ కొండపల్లి శ్రీనివాస్. గజపతినగరం ఎమ్మెల్యే. విజయనగరం జిల్లా గజపతినగరం టీడీపీ అభ్యర్థి గా హఠాత్తుగా కొండపల్లి శ్రీనివాస్ తెరపైకి వచ్చారు. అప్పటివరకు ఆశావహులుగా వినిపించిన పేర్లలో శ్రీనివాస్ పేరు చెవినపడిన దాఖలాలు లేవు.అధిష్టానం ఆశీస్సులతో టీడీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన కొండపల్లి శ్రీనివాస్ గజపతినగరం నియోజక వర్గంలో ప్రతీ మండలంలో విస్తృ తంగా పర్యటించారు. అత్యంత శాంత స్వభావం కలిగిన వ్యక్తిత్వంతో అతి తక్కువ కాలంలోనే నియోజక వర్గంలో తన ముద్ర వేయగలిగారు. ఎన్నికల లో ప్రజామోదాన్ని పొంద గలిగారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి అభ్యర్థులు విజయం సాధించి అధికారం చేప ట్టిన వేళ చంద్రబాబు నాయుడు క్యాబినెట్ లో కొండపల్లి శ్రీనివాస్ కు బెర్త్ దక్కడం విశేషం. జిల్లాలో గెలుపొందిన ఏడుగురు టీడీపీ ఎమ్మెల్యేలలో ఎమ్మెల్యేలుగా ముగ్గురు సీనియర్లు, నలు గురు జూనియర్లు ఉన్నారు. కిమిడి కళా వెంకటరావు, కోండ్రు మురళి, కోళ్ల లలిత కుమారి వంటి సీనియర్లు వుండగా తొలిసారిగా శాసనసభకు ఎన్నికైన వారి పేరు మంత్రివర్గ కూర్పులో వుండే అవకాశం తక్కువనే విశ్లేషణ రాజకీయ వర్గాల్లో సాగింది. అయితే టీడీపీ అధిష్టానం శ్రీనివాస్ వైపుచూడడంతో విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా కొండపల్లికి మంత్రి పదవి దక్కింది.ఆయన అభిమానుల్లో ఆనందోత్సాహాలు నింపింది.

కల్లు గీత కార్మికులకు 40 శాతం వైన్ షాపులను కేటాయించాలి

- జిల్లాకే యాత కార్పొరేషన్ పదవి కేటాయించాలి
- ఉత్తరాంధ్ర జిల్లాలో ఉన్న యాత కులస్తులకు ఎమ్మెల్సీ పదవి కేటాయించాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: తెలుగుదేశం పార్టీ హామీ ఇచ్చిన విధంగానే రాష్ట్రంలో ఉన్న కల్లుగీత కార్మికులకు 40శాతం వైన్ షాపులను కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం విజయనగరం జిల్లా శాఖ డిమాండ్ చేసింది. బుధవారం విజయనగరం జిల్లా కేంద్రంలోని కె.ఎల్.పురం సిఐటియు కార్యాలయంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే యాత సాధికారత కార్పొరేషన్ చైర్మన్ పదవి విజయనగరం జిల్లాకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఉత్తరాంధ్ర జిల్లాలో విజయనగరం జిల్లలో యాత కులస్తులు అధికంగా ఉన్నారన్నారు. వైన్ షాపుల్లో ఉద్యోగులుగా కల్లు గీత కార్మిక కుటుంబాలకే అవకాశం కల్పించాలన్నారు.నీరా ప్రాజెక్టును ఏర్పాటు చేయాలన్నారు.ఉత్తరాంధ్ర జిల్లాలో సుమారు ఆరు లక్షల మంది యాత కులస్తులు ఉన్నారని స్వాతంత్ర్యము వచ్చిన ఇంత వరకు ఒక్క ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కానీ లేరన్నారు.కల్లు గీత కార్మికులకు రూ.4వేలు ఫించన్లు ,చంద్రన్న భీమా కింద పది లక్షలు ఇవ్వాలన్నారు.గీత కార్మికులకు ఇబ్బంది పెట్టే జి.ఓ నెంబర్ 677 ను రద్దు చేయాలన్నారు.యాత కార్పొరేషన్ ద్వారా కులస్తులకు రుణాలు మంజూరు చేయాలన్నారు.ప్రభుత్వ స్థలాల్లో బంజరు భూమి, ఈనాం భూములు ప్రభుత్వ చెరువుగట్లపై ఉన్న తాటి చెట్లను కల్లు గీత కార్మికులకు కేటాయించాలన్నారు. గీత కలుస్తుల విద్యార్థులకు విద్యా పథకం కింద విదేశీ విద్య రుణ సదుపాయం కల్పించాలన్నారు.కల్లు గీత కార్మికులకు సామాజిక భవనాలకు స్థలాలు మంజూరుచేసి, భవనాలు నిర్మాణాలు చేయాలన్నారు. కల్లు ను మత్తు పదార్థాల జాబితా నుంచి తొలగించి శీతల పానీయాలుగా గుర్తించాలన్నారు.ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జమ్మల అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిమ్మ అప్పారావు, జిల్లా కన్వీనర్ కొలుసు శ్రీను, కోశాధికారి బంగారు నాయుడు, యాత సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొర్లె సూరిబాబు, శెట్టి బలిజ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు గుత్తుల మధు సూధన్ రావు, సొసైటీ ప్రెసిడెంట్లు అప్పల స్వామి, జి.దేవుడు, రమణ పాల్గొన్నారు.

ప్రమాణస్వీకార మహోత్సవం ప్రత్యక్ష ప్రసారం

విశాలాంధ్ర-రాజాం: రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవం ను రాజాంలో నటరాజ్ ఫంక్షన్ హాల్ లో ఎస్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం గావించారు. మున్సిపల్ కమీషనర్ జె. రామప్పలనాయుడు, ఎంపిడిఓ శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రమాణ స్వీకారాన్ని చూపించేందుకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-జామి: రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు మంత్రివర్గం ప్రమాణ స్వీకారాన్ని సామాన్య ప్రజలు వీక్షించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. మండల కేంద్రమైన జామిలోని శ్రీవేంకటేశ్వర కళ్యాణమండపంలో ఎంపిడివో తిరుమలరావు పర్యవేక్షణలో భారీ తెరను ఏర్పాటు చేసారు. ఈతెరపై ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ప్రజలు తిలకించేలా ఏర్పాట్లు చేసారు. వందలాదిమంది మహిళలు ఈకార్యక్రమానికి తరలి వచ్చారు. అలాగే అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సిబ్బంది, ఉపాధి అధికారులు, సిబ్బందితోపాటు వీక్షించేందుకు తరలి వచ్చారు.

18న మండల సర్వసభ్య సమావేశం

ఎమ్మెల్యే హాజరయ్యే అవకాశం

విశాలాంధ్ర-జామి: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 18న నిర్వహించనున్నట్లుగా ఎంపిడివో తిరుమల రావు తెలిపారు. ఎంపిపి అధ్యక్షతన జరిగే ఈసమావేశానికి స్థానిక ఎమ్మెల్యేలుగా ఎన్నికైన కోళ్ళలలితకుమారి, కొండపల్లి శ్రీనివాస్‌లకు ఆహ్వానాలను పంపించడం జరిగిందన్నారు. మండల పరిషత్‌కార్యవర్గంలో తెలుగు దేశం పార్టీకి కేవలం 2 ఎంపిటిసిలు మాత్రమే ఉండడంతో వారి పాత్ర నామమాత్రంగానే ఉండేది. తాజాగా రెండు నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు అధికారంలోకి రావడంతో ప్రస్తుత సమావేశానికి ప్రాముఖ్యత ఏర్పడింది. ఈసమావేశానికి ఎస్‌కోట ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి హాజరు అవుతారని టీడీపీ వర్గీయులు భావిస్తున్నారు.

భోగాపురంలో... ప్రమాణ స్వీకార వీక్షణ

విశాలాంధ్ర -భోగాపురం: ఎంపిడీఓ చంద్రకళ ఆధ్వర్యంలో స్థానిక రాజుల వీధిలో ఉన్న కల్యాణ మండపంలో చంద్ర బాబు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించేం దుకు ప్రత్యక్ష ప్రచార తెరను ఏర్పాటు చేసారు. టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇతర మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం జనసేన నాయకుడు కాకర్లపూడి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో భారీ కేక్ ను కట్‌చేసి నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి మండల అధికారులు, టిడిపి, జనసేన, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వీక్షించారు.

మెంటాడలో ..

విశాలాంధ్ర -మెంటాడ: ఎంపిడీఓ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో స్థానిక మండల రచ్చబండ వద్ద చంద్రబాబు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రత్యక్ష ప్రచారం తెరను ఏర్పాటు చేసారు. టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇతర మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం స్థానిక జనసేన నాయకుడు నూతనం గా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు మండల సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ పట్నాయక్ ఏవో ఏ.పి.యం ఈఓపిఆర్‌డి, టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వీక్షించారు.

కొండపల్లి ప్రస్థానం ఇలా....

విశాలాంధ్ర-వంగర : విజయనగరం జిల్లాకు సంబంధించి గజపతినగరం శాసనసభ్యులు కొండపల్లి శ్రీనివాస్ కు మంత్రివర్గంలో బుధవారం చోటు కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటిసారి గజపతినగరం నియోజకవర్గం ఎంఎల్ఏ గా గెలుపొందిన కొండపల్లి శ్రీనివాస్‌కు ఈ అవకాశం దక్కింది. కొండపల్లి శ్రీనివాస్ విజయనగరం జిల్లా గజపతినగరం శాసనసభ్యుడు, రాష్ట్ర క్యాబినెట్ మంత్రి, వాణిజ్యవేత్త, సాఫ్ట్ వేర్ నిపుణులు, సంఘసేవకుడు. 2024 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో గజపతినగరం శాసనసభా స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. కొండపల్లి శ్రీనివాస్ 1982 ఏప్రిల్ 13న కొండపల్లి కొండలరావు, సుశీల దంపతులకు జన్మించారు. శ్రీనివాస్ భార్య లక్ష్మి సింధు. కుమారుడు విహాన్, కుమార్తె మేధ. శ్రీనివాస్ గ్రామీణ ప్రాంతం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి సాఫ్ట్‌వేర్ నిపుణుడిగా పేరొందారు. తన వృత్తిలో భాగంగా అనేక దేశాలు తిరిగినా జన్మభూమికి సేవ చేయాలనే తలంపుతో అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. తన కుటుంబ రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారు.కొండపల్లి శ్రీనివాస్, రాజకీయ నాయకులు, వాణిజ్యవేత్త. గ్రామీణ స్థాయి నుంచి సాఫ్ట్ వేర్ నిపుణుడిగా తయారయ్యారు. శ్రీనివాస్ ప్రాథమిక విద్యాభ్యాసం విజయనగరం, అరకు ప్రాంతాల్లో సెయింట్ జోసఫ్ స్కూలులో సాగింది. ఇంటర్మీడియట్ విశాఖలోని విజ్ఞాన్ విద్యాసంస్థలో చదివారు. జి.ఎం.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ (కంప్యూటర్స్) చదివారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి ఇండియానా రాష్ట్రంలోని ప్రఖ్యాత బాల్ స్టేట్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్స్ డిగ్రీ చేశారు. శ్రీనివాస్ ఆ తరువాత వెనక్కి తిరిగి చూడ లేదు. అమెరికాలో స్థిరపడి ఒరాకిల్ సంస్థలో ఇ.ఆర్.పి. సొల్యూషన్స్ విభాగంలో సుధీర్ఘకాలం సాఫ్ట్‌వేర్ నిపుణుడి గా భాద్యతలు నిర్వర్తించారు. పరిశ్రమలు, విద్యుతుద్పాదన, హోటళ్ళు, బ్యాంకింగ్, ఎయిర్ లైన్స్, ఇన్సూరెన్స్ వంటి రంగాల్లో సాఫ్ట్ వేర్ సేవలను అందించారు. ఈ క్రమంలో ఐబిఎమ్, హెచ్.పి, విప్రో వంటి 500 పైగా అంతర్జాతీయ సంస్థలతో కలిసి పనిచేసారు. ఈ వృత్తి పనిలో భాగంగా శ్రీనివాస్ అమెరికా, మిడిల్ ఈస్ట్ లోని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఈజిప్ట్ తో సహా మిగతా దేశాలు, హాంగ్ కాంగ్ వంటి దేశాలు పర్యటించి తన సంస్థల తరుపున ప్రాతినిధ్యం వహించారు. ఈ పర్యటనలలో విశేష అనుభవాన్ని గడించారు. కుటుంబ రాజకీయ నేపధ్యం ఈ విధంగా ఉంది. కొండపల్లి శ్రీనివాస్ కుటుంబం తరాల రాజకీయ నేపధ్యం కలిగి వుంది. శ్రీనివాస్ తాతయ్య కొండపల్లి పైడితల్లి నాయుడు మూడుసార్లు బొబ్బిలి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై 11వ, 12వ, 14వ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గాను, విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా సేవలు అందించారు.శ్రీనివాస్ తండ్రి కొండపల్లి కొండలరావు గంట్యాడ మండల పరిషత్ అధ్యక్షుడుగా ఎన్నికై సేవలు అందించారు. శ్రీనివాస్ తల్లి తరుపున తాతయ్య అయిన అప్పికొండ సత్యం నాయుడు 1962-82 మధ్య కాలంలో సాలూరు సమితి అధ్యక్షుడుగా సేవలు అందించారు.ఈ యన కుటుంబసభ్యులు సేవలతో మంచి గుర్తింపులభించింది.శ్రీనివాస్ వృత్తి పనిలో భాగంగా అనేక దేశాలు తిరిగినా పుట్టి పెరిగిన ప్రాంతం అభివృద్ధి గురించి తాపత్రయపడే వ్యక్తిత్వం. సహజంగా రాజకీయ కుటుంబ నేపధ్యం నుంచి వచ్చిన ఆయనకు రాజకీయాలపైనా, స్థానిక సమస్యలు, వాటి పరిష్కార అంశాలపైనా అవగాహన మెండు.ప్రత్యక్ష రాజకీయాల్లో లేకపోయినా ఏళ్లుగా ప్రజాసేవలో నిమగ్నమయిన ఆయనదాతృత్వంయువతలో మంచి గుర్తింపు ఇచ్చింది. రోటరీ క్లబ్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన శ్రీనివాస్ అనేక రక్తదాన శిబిరాల స్వచ్ఛంద నిర్వహణలో చురుగ్గా పాల్గొన్నారు. గజపతినగరం నియోజకవర్గంలో 26 వరకూ తాగునీటి ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు గాను నిధులను సమకూర్చడంలో ఫలితాలను సాధించారు. గజపతినగరం నియోజకవర్గంతో సహా విజయనగరం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, క్రీడా, సాంస్కృతిక, సేవాకార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందిస్తూ గ్రామాల వికాసానికి కృషి చేస్తూ వచ్చారు.శ్రీనివాస్ వివిధ దేశాల్లో సాఫ్ట్ వేర్ రంగ నైపుణ్యం తన పుట్టిన ప్రాంతంలో వాణిజ్య కార్యకలాపాలకు విస్తరించేందుకు దోహదపడింది. తన అనుభవం, ఆలోచనలతో గ్రామీణ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో వివిధ వాణిజ్య సంస్థలను స్థాపించి మంచి ఫలితాలు సాధించారు. హెూటళ్ళ రంగంలో విజయనగరం జిల్లాలో హెూటల్ కొండపల్లి గ్రాండ్, విహార రెంటల్ గెస్ట్ హౌస్ ఏర్పాటు చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ లో భాగంగా రాధాకృష్ణ ఆగ్రో ఫుడ్స్, రాధాకృష్ణ మోడర్న్ రైస్ మిల్స్ ను స్థాపించారు.

రామభద్రపురం మండలంలో ప్రమాణ స్వీకార వీక్షణ

విశాలాంధ్ర-రామభద్రపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బుధవారము 11 గంటల 27 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేయడంతో మండలంలో ఉన్న పొదుపు సంఘాల మహిళలు, టెలికాన్ఫరెన్సో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు. భూ సాయవలస వద్ద ఉన్న ఎస్ డి కన్వెన్షన్ హాల్లో ఎంపీడీవో ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో టెలికన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఎంఈఓ తిరుమల ప్రసాదరావు పలు ప్రభుత్వ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.